# "పసికందు ప్రాణాలు బలి తీసుకున్న ఆర్ఎంపీ డాక్టర్ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్..!



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండల కేంద్రంలో గల కేంద్రంలోగల ఓ నిండు పసికందు ప్రాణాలను బలి తీసుకున్నాడు వివరాల్లోకి వెళితే పిట్లం మండల కేంద్రంలో గల భవాని హాస్పిటల్ లో శుక్రవారం రోజు ఒక నెల 15 రోజుల పసికందు . ప్రాణాన్ని బలి తీసుకున్నాడు. వివరాలలోకి వెళ్తే పిట్లం మండలం తిమ్మా నగర్ గ్రామానికి చెందిన జైపాల్ అనిత అనే దంపతులకు. ఒక నెల 15 రోజుల పసికందు మూత్రం మరియు మలవిసర్జన కాకపోవడంతో భవాని హాస్పిటల్కు తీసుకు వచ్చినట్లు కుటుంబ పసికందు తల్లి అనిత తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. నిన్నటి నుండి నా బాబుకు మూత్రం మరియు మలవిసర్జన కావడం లేదని శుక్రవారం భవాని హాస్పిటల్ కి తీసుకువచ్చామని తీసుకు వచ్చిన వెంటనే భవాని హాస్పిటల్ డాక్టర్. రాము ఒక మందు బాటిల్ ఇచ్చి ఒక మూత మందు పసికందుకు పోయాలని తెలపడంతో అతని సూచన మేరకు బాలుడికి మందు పోచమని తెలిపారు. మందు పోసిన. కొద్దిసేపటికి బాలుడు విపరీతంగా ఏడుస్తూ మలవిసర్జన మూత్రం చేసుకున్నాడని తదనంతరం ఎలాంటి అలజడి లేకుండా పడిపోయాడని దాంతో మేము నిద్రిస్తున్నడేమో అని అనుకున్నామని కొంత సేపటి తరువాత అతడిని ఊపగా ఎలాంటి స్పందన లేకపోవడంతో అతనిని మరణించినట్లు నిర్ధారించుకున్నామని అన్నారు. విషయంలో ఆర్ఎంపీ డాక్టర్ను ఏ మందు ఇచ్చావని అడగగా ఆర్ఎంపీ డాక్టర్ ఎంబిబిఎస్ ఎలాంటి సమాధానం చెప్పలేకపోవడంతో ఆరోపించగా ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదని తల్లిదండ్రులు బంధువులు ఆరోపించారు. ఏది ఏమైనాప్పటికీ తెలిసి తెలియని వైద్యం చేస్తూ ఇలా ప్రాణాలను హరించడం ఎంతవరకు సమంజసం అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి ముందు బాలుడిని పట్టుకొని ఏడుస్తుండడం పలువురిని కలిసి వేసింది పసికందును నిర్లక్ష్యంగా. చంపిన ఆర్ఎంపీ డాక్టర్ శంకర్ దాదా ఎంబిబిఎస్ అన్నట్టు ఇలా ఎంతమంది ప్రాణాలను బలి తీసుకుంటాడని పలువురు ఆరోపించారు. మృత్యువాత ఇలాంటి వైద్యలో వైద్యులపై హెల్త్ డిపార్ట్మెంట్ చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు ఇలాంటి ఆర్ఎంపీ డాక్టర్లు ఫస్ట్ ఎయిడ్ చేయడానికి అవకాశమున్న ఆర్ఎంపీ డాక్టర్ పై హెల్త్ ఆఫీసర్ తనిఖీలు ఎందుకు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు చాలామంది ఆర్ఎంపీ డాక్టర్లు పల్లెల్లో దవఖానాల పేరిట క్లినికులు పెట్టుకుని ఎంబిబిఎస్ చేస్తున్న . వైద్యాన్ని వీరు పల్లెల్లో నిర్వహిస్తున్నట్టు బోగట్ట ఇలాంటి వైద్యులపై హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ఏం చేస్తున్నాడని ఎంతవరకు వీరిపై నిఘా ఉంచుతున్నారని ఉదాహరణ ఇతను చేసిన వైద్యమే మనకు సాక్ష్యం ఈ పసికందుకు వైద్యం చేసిన డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులతో పాటు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.



## బిక్షాటనతో వినూత్న ధర్నా చేసిన ఆల్ నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయిస్

**- సుప్రీంకోర్టు జీవో 510 జీవోను వెంటనే అమలు చేయాలి**

కామారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే) కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆల్ నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో 10వ రోజు భిక్షాటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ నేషనల్ హెల్త్ మిషన్ ఎంప్లాయిస్ లు మాట్లాడుతూ గత పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని పట్టించుకోవడం లేదన్నారు. తమకు చాలీచాలని వేతనాలతో ఇవ్వడం జరుగుతుందని, సుప్రీంకోర్టు జీవో ప్రకారం 510 జీవోను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం తమను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, పెరిగిన నిత్యవసరవస్తుల ధరలకు అనుగుణంగా వేతనాలు సవరణ చేయాలన్నారు. హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న బడుగు బలహీనవర్గ ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము కళ్ళు తెరిచి మా యొక్క సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున అన్ని జిల్లాలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రాజ్యాంగబద్ధంగా కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. పదో రోజు సందర్భంగా రోడ్డుపైన భిక్షాటన నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ దశరథ్, ఆల్ నేషనల్ హెల్త్ ఎంప్లాయిస్ రాజు, సవిత, గీత, సిద్ధార్థ గౌడ్, అఖిల్ గౌడ్, విద్యాసాగర్ గౌడ్, దివ్య, వరలక్ష్మి, సంధ్య, అనిత, పివి వెంకటరమణ, సులోచన, హరినాథ్, అమ్ములు, రాణి, లింబవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల , సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే) ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని 17వ పోలీస్ బెటాలియన్ కార్యాలయం సర్దాపూర్ లో కాళోజి నారాయణరావు గారి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో లిబెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ యస్.శ్రీనివాస్ కాళోజి నారాయణ రావు గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది కాళోజి గారి చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ యస్.శ్రీనివాస్ మాట్లాడుతూ కవిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా కాళోజీ కలాన్ని ఆయుధంగా చేసుకుని తెలంగాణ సంస్కృతిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తుగా కాళోజీ పుట్టిన రోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడని.. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తి గడించారు అని తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో కనపడతాయి అని కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ నుంచి డాక్టరేట్ పొందారు అలాగే 1992 లో పద్మవిభూషణ్ – భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారం వరించింది అని తెలిపారు.. తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజల గోడును తన గొంతుక ద్వారా వినిపించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమం, సంరక్షణ కోసం

**- కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో చట్టం చేయాలి**

**- రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే) ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, సంరక్షణ కోసం పార్లమెంట్ లో చట్టం తీసుకొని రావాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ ( ట్రస్మా ) ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో, పట్టణంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమాల్లో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వృత్తిపరంగా సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నప్పటికీ అది మాత్రం పార్లమెంట్ లో చట్టం తీసుకొని రావడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కూడా పార్లమెంట్ లోనే చట్టం తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. వారి సంక్షేమం ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సెస్ వసూలు చేయడం ద్వారా వారి జీవితానికి భరోసా కల్పించే అవకాశం ఉంటుందని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు.

ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆయా యాజమాన్యాలు సకాలంలో మెరుగైన జీతభత్యాలు ఇచ్చి వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని వినోద్ కుమార్ సూచించారు. స్వరాష్ట్రం తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఎంతో పురోగతి సార్ సాధించిందని వినోద్ కుమార్ తెలిపారు 200 పైచిలుకు ఉన్న గురుకుల పాఠశాలలను 1090 కి గురుకుల పాఠశాలలను పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో గురుకుల పాఠశాలలో విద్యాబోధన సాగుతుందని, ఒక్కొక్క విద్యార్థికి లక్ష 25 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వినోద్ కుమార్ వివరించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని, ఇదే విషయాన్ని కేంద్ర మంత్రులు పార్లమెంటులో, ప్రధాని అధ్యక్షతన ఉన్న నీతి ఆయోగ్ పలుమార్లు ప్రస్తావించిన విషయాన్ని వినోద్ కుమార్ గుర్తు చేశారు. తస్మా ట్రస్మ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ వి విప్ పాడీ కౌశిక్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ విజయ, సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

కామారెడ్డి/ భిక్కనూర్, సెప్టెంబర్ 09:(వాయిస్ టుడే) మండలంలోని సిద్ధి రామేశ్వర నగర్ గ్రామంలో శనివారం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కాలోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కాలోజీ నారాయణరావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాజంపేట లతా సుధాకర్, ఎంపీటీసీ మీనా దుర్గా బాబు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## గర్భిణీ మహిళకి రక్తదానం చేసిన రాజిరెడ్డి

**జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు**



కామారెడ్డి / జుక్కల్, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్తహీనతతో చికిత్స పొందుతున్న కవిత(28) గర్భిణీ కి ఆపరేషన్ నిమిత్తమై తక్కువగా మందిలో ఉండే ఏ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలానికి చెందిన రాజిరెడ్డి గారి సహకారంతో వారికి కావలసిన ఏ నెగెటివ్ (PRBC) రక్తం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడడం జరిగింది. ఒక్క ఫోన్ చేయగానే స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చినందుకు రాజిరెడ్డి కి జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో KBS బ్లడ్ సెంటర్ టెక్నీషియాన్ జీవన్, వెంకట్, సంపత్ లు పాల్గొన్నారు.

## బాధితకుటుంబానికిఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ జనగామ శరత్ రావు

ముస్తాబాద్ సెప్టెంబర్ .09 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండలంలో మొన్నటి రోజున ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించిన అనమేని నర్సింలు కుటుంబానికి 10000?రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎంపీపీ జనగామ శరత్ రావు . వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని చెప్పడం జరిగింది అనమేనీ నరసింహులు కుటుంబ సభ్యులు ఎంపీపీ జనగామ శరత్ రావు మరియు బీఆర్ఎస్.కు వారి కుటుంబం సభ్యులు. కృతజ్ఞతలు తెలిపారు.



## నూలు పోగులతో అపురూప "కళ" చిత్రం

**చేతిమగ్గంపై నేసిన "జీ 20" చిత్రం**

**దేశ ప్రధాని మోడీ తోపాటు ప్రతినిధుల చిత్రాలు**

**జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న**

**సిరిసిల్ల చేనేత కళాకారుడు హరిప్రసాద్**

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత కళాకారునీ ప్రతిభ దేశ ప్రధాని మోడీ తోపాటు ప్రతినిధుల చిత్రాలు చేతిమగ్గంపై ఆవిష్కరణ చేసి అబ్బురపరిచే కళతో చేతిమగ్గంపై నూలుపోగులతో అద్భుతాలను ఆవిష్కరించే చేనేత కళాకారుడు వెల్దీ హరిప్రసాద్. మరో నూతన ఆవిష్కరణ చేశారు. భారతదేశంలో జరుగుతున్న జీ20 సమావేశాలను పురస్కరించుకొని అపురూపమైన కళారూపాన్ని వెల్ది హరిప్రసాద్ చేతిమగ్గంపై నేసి సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభను మరోసారి జాతీయస్థాయిలో నిలబెట్టునున్నారు. సిరిసిల్ల చేనేత కళకు జాతీయస్థాయి గుర్తింపు తీసుకొచ్చి దేశ ప్రధాని మోడీతో శభాష్ అనిపించుకున్న కళాకారుడు వెల్ది హరిప్రసాద్. మన్ కి బాత్ కార్యక్రమంలో స్వయంగా ప్రధాని మోడీ వెల్ది హరిప్రసాద్ పేరును ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు. ఇటీవలే సిరిసిల్ల బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేలా "సిరిసిల్ల సిరిపట్టు" చీరను వెల్ది హరిప్రసాద్ దంపతులు చేతిమగ్గంపై రూపొందించి గవర్నర్ తమిళ్ సై చేత ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం దేశంలో జరగనున్న జి20 సమావేశాల సందర్భంగా వెల్ది హరిప్రసాద్ చేతిమగ్గంపై భారతదేశ చిత్రపటం తో పాటు స్వాగతం పలుకుతున్న ప్రధాని మోడీ చిత్రాన్ని 20 దేశాల ప్రతినిధుల చిత్రాలు వచ్చేలా నూనె పోగులతో అపురూప కళా చిత్రాన్ని ఆవిష్కరించారు. జీ 20 లోగో జరి అంచుతో రూపొందించిన హరి ప్రసాద్ కళ చిత్రం మరోసారి జాతీయస్థాయిలో సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభను చాటేలా చేతిమగ్గంపై ఆవిష్కరించారు. జి" 20 లోగోను గతంలో చేతిమగ్గంపై నేసిన హరిప్రసాద్ ఈసారి ప్రత్యేకంగా మన దేశంలో జరుగుతున్న జీ20 సమావేశాలను దృష్టిలో ఉంచుకొని చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. వారం రోజులపాటు కష్టపడి చేతిమగ్గంపై రెండు మీటర్ల వస్త్రంపై నూలు పోగుల మధ్య ఆవిష్కృతమైన కళా నైపుణ్యాన్ని చూసి అబ్బుర పడాల్సిందే. తగిన ప్రోత్సాహం అందిస్తే ఇలాంటి మరెన్నో కళారూపాలను ఆవిష్కరిస్తానని వెల్ది హరిప్రసాద్ తెలిపారు.



## గర్భిణీలకు, బాలింతలకు సకాలంలో సరుకులు అందేలాగా చూద్దాం

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9 (వాయిస్ టుడే) మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారి ఆదేశానుసారం ఈరోజు సమ్మె నోటీసు ఇచ్చిన సంఘాలతో చర్చించడం జరిగింది. దీనిలో భాగంగా సమ్మెలోకి వెళ్లబోతున్న టీచర్లు అందరికీ ప్రభుత్వం ఇస్తున్నటువంటి పారితోషకము టీచర్ కు 13650, ఆయా కు 7600 జీతం పెంచినారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక లక్ష రూపాయలు టీచర్ కు , 50 వేల రూపాయలు ఆయాకు ప్రకటించడం జరిగింది. ఎన్ హెచ్ టీ ఎస్ , పోషణ ట్రాకర్ లను సింగల్ ఆప్ గా మార్చబోతున్నరు. మట్టి ఖర్చులకు డబ్బులు ఇవ్వబోతున్నరు. ఆహార పదార్థాలు బియ్యం పప్పు నూనె పాలు గుడ్లు బాలామృతం కురుకురే నాణ్యత ,పరిమాణంలో తేడాలు లేకుండా ఆర్టీసీ కార్గో ద్వారా బయోమెట్రిక్ పద్ధతిలో పోపు దినుసుల తో సహా సరఫరా చేస్తున్నరు. సమయానికి అన్ని రకాల బిల్లులు ఆన్లైన్ ద్వారా త్వర త్వరగా క్లియర్ చేస్తున్నారు.